జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా చిత్రం అశోక్

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి గా చిత్రం అశోక్ నియమితులయ్యారు . ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాచం సత్యనారాయణ చేతుల మీదుగ శుక్రవారం రాష్ట్ర కార్యాలయం లో నియామక పత్రాన్ని అందుకున్నారు . ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఎల్బీ నగర్ కన్వీనర్ బీరెల్లి వెంకట్ రెడ్డి , మధు పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి..

మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

విశ్వంభర, చైతన్యపురి : కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సరూర్ నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ నుండి నెక్సా షోరూం వరకు వాటర్ వర్క్స్ నిధులు రూ. 55 లక్షలతో ఏర్పాటు చేయనున్న డ్రైనేజి నిర్మాణం పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. హుడా కాంప్లెక్స్ కాలనీ ప్రజలు సుదీర్ఘకాలంగా డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నారని ఇకనుండి ఆ సమస్య ఉండదన్నారు. ప్రజల సంక్షేమం కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం చందు నాయక్, జలమండలి మేనేజర్ మమత, కాలనీవాసులు అనూప్ రాజ్, మల్లారెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, బిఆర్ఎస్ నాయకులు లోకసాని కొండల్ రెడ్డి, ధర్పల్లి అశోక్, శ్రీనివాస్ గౌడ్, రాజ్ కుమార్ గుప్తా, గోవర్ధన్ రెడ్డి , న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ గుప్తా, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి మార్గాలను విస్తరిస్తున్న తెలంగాణ

జర్మనీలో భారత రాయబారితో చర్చలు నిర్వహించిన మంత్రి వివేక్



విశ్వంభర, తెలంగాణ బ్యూరో : తెలంగాణ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు కీలక అడుగుగా, కార్మిక, ఉపాధి & గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి నాయకత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శుక్రవారం బెర్లిన్‌లోని భారత రాయబారి కార్యాలయంలో జర్మనీకి భారత రాయబారి అజిత్ గుప్తే గారితో వ్యూహాత్మక సమావేశం నిర్వహించింది.ఈ సమావేశంలో నైపుణ్య ఉపాధి మార్గాలను బలోపేతం చేయడం, అలాగే యూరప్‌లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీలో భారతీయ ప్రవాసుల పాత్రను మరింత పెంపొందించడం వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు.సమావేశంలో జర్మనీలో భారతీయుల సంఖ్య 3.11 లక్షలకు చేరుకున్నదని, అందులో సుమారు 1.16 లక్షల మంది దేశ ఆర్థిక వ్యవస్థకు పన్నుల రూపంలో సహకరిస్తున్నారని ప్రతినిధి బృందం వివరించింది.

ఘనంగా ఎన్ఎస్ యుఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశ్వంభర, మీర్‌పేట్ : ఎన్ఎస్ యుఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్ ఎస్ యు ఐ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు అక్కిరెడ్డి దిక్షిత్ ఆధ్వర్యంలో మీర్‌పేట్ లోని టీకేఆర్ కళాశాల బస్టాండ్ వద్ద జండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా టి పీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, రంగా రెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ రంజిత్, వినీత్, కౌశిక్ సాయి, రిషికేష్ రక్షిత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

చైతన్యపురి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యం లో చైతన్యపురి డివిజన్ బాబు కాంప్లెక్స్ చౌరస్తా వద్ద చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్ ,రమేష్ ,రాజు, సాయి, మల్లేష్, శ్రీను, పీ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

(విశ్వంభర, ఎల్బీనగర్)

ఎల్బీనగర్ నుండి మరో పోరాటానికి సిద్ధం

విశ్వంభర, యాదాద్రి భువనగిరి : ఉద్యమ కారుల ఆశయాల సాధనకు ఉద్యమాల పురటి గడ్డ ఎల్బి నగర్ నుండి మరో పోరాటానికి సిద్ధమని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాచం సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా పొడిచేడు గ్రామం నుండి యాదాద్రి భువనగిరి వరకు వంద కిలోమీటర్ల తెలంగాణ పొలిటికల్ యువజన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మహనీయుల జయంతి పాదయాత్రను కాచం సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పొడిచేడు గ్రామం లొ శ్రీకాంత చారి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత చారి విగ్రహం సాక్షిగా తెలంగాణ పొలిటికల్ యువజన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మహనీయుల జయంతి పాదయాత్ర కు అందరు మద్దతు పలికి విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. మహనీయులు జయంతిలను గుర్తుకు చేస్తు చేపట్టిన ఈ పాదయాత్ర అభినందనీయం అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు శ్రీకాంత చారి పెట్రోల్ పోసుకొని ఆత్మార్పణ చేసుకున్న సందర్భం యావత్ ప్రపంచం ముందు ఇంకా మెదలాడుతూనే ఉందన్నారు. నాలుగు రోజుల పాటు మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచేటప్పుడు కూడా నా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మళ్లీ జన్మంటూ ఉంటే కూడా తెలంగాణ రాష్టం కోసం సమీదనై పోతానని కోరుకున్న తొలి ఉద్యమ వీరుడు శ్రీకాంత చారి అని పేర్కొన్నారు. కానీ శ్రీకాంత్ ఆచారి చనిపోయి 15 సంవత్సరాలైనా నేటికీ ఉద్యమ ఆశయాలు మాత్రం



నెరవేరలేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తొమ్మిదిన్నరెండ్లలొ కేసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండేండ్లు అయిన కానీ తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల ఆశయాలు మాత్రం సిద్ధించలేదన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వారి మేనిఫెస్టో లొ ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులు రెండు వందల యాభై గజాల స్థలం, ఇరవై ఐదు వేల పింఛన్ ఉద్యమ కారులకు ఇవ్వాల్సిందే అని అన్నారు. లేని పక్షం లొ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లొ రాష్ట్రము లొ ఉన్న అన్ని ఉద్యమకారుల సంఘాలను కలుపుకొని ఉద్యమ పురటి గడ్డ ఎల్బి నగర్ నుండి మరో పోరాటానికి సిద్ధం అని ఆయన ప్రకటించారు. అలాగే డిసెంబర్ మూడు లోపు ఎల్బి నగర్ చౌరస్తాకు శ్రీకాంత చారి చౌరస్తాగా నామకరణం చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లొ శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ వెంకటాచారి , పొడిచెడు గ్రామ సర్పంచ్ సైదులు, శ్రీకాంత చారి సోదరుడు రవి చారి , తంగళ్లపల్లి గిరిధర చారి, కొంగరి మహేష్, ఇంజమూరి రాము కందుల ఆంజనేయులు, తొర్రి సురేష్, సరూపంగ కుమార్, కుంచం రాజు, నామొజు రాజు చారి, పడిగేమ్ శ్రీనివాస్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

విద్యాసంస్థల్లో భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా అభివృద్ధి పనులు

- విడివిడిగా ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలి
- అధికారులకు నిర్మల జగ్గారెడ్డి, జగ్గారెడ్డి సూచన
- సీఎస్సార్ నిధులతో పాటు ముఖ్యమంత్రి తో మాట్లాడి నిధులు తీసుకువస్తా - జగ్గారెడ్డి

విశ్వంభర, సంగారెడ్డి : సంగారెడ్డి ,సదాశివ పేట మున్సిపాలిటీ ల పరిధి లో అన్ని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ళ లో భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా, పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా జగ్గారెడ్డి, నిర్మల సంబంధిత అధికారులతోకలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నెలలో కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి కొనసాగింపుగా, శుక్రవారం డిఆర్ఓ పాండు సమక్షంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. అదనపు తరగతి గదులు, హాస్టల్ వసతి కోసం ప్రత్యేకంగా భవనాలు, స్కూళ్లు, కాలేజీల్లో టాయిలెట్స్, మెరుగైన నీటి వసతి, అవసరమైన ఇతరత్రా అన్ని సదుపాయాలు కల్పించడం కోసం రూపొందించిన నిధుల ప్రతిపాదనలపై చర్చించారు. ప్రధానంగా తారా డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, బాయ్స్ హైస్కూల్ లలో అదనపు తరగతి గదులు, మూత్రశాలలు, విద్యార్థులు ఉండేందుకు తగినన్ని హాస్టల్ గదులు తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య పెరిగే అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు తగినట్లుగా నూతన భవనాలను నిర్మించాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. నిధుల విషయంలో సంకోచించాల్సిన అవసరం లేదని, విద్యార్థులకు ప్రయోజనం దక్కడమే ముఖ్య విషయమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా మరోసారి ప్రతి విద్యా సంస్థ వారీగా ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రిని అడిగి తాను అవసరమైనన్ని నిధులు తెప్పిస్తానని ఈ సందర్భంగా జగ్గారెడ్డి తెలిపారు. దాంతోపాటు సి ఎస్ ఆర్ నిధులు కూడా వీలైనంత ఎక్కువ తెప్పించేందుకు సమీక్ష సమావేశం నుంచే ఆయన అరబిందో, ఎమ్మెస్ ఎన్, యుబి తదితర కంపెనీల పెద్దలతో ఫోన్లో మాట్లాడారు. ఆయా కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాల, కళాశాల, హాస్టల్ వసతి.. ఇలా ఒక్కో విద్యాసంస్థకు సంబంధించి అవసరమైన నిధుల ఎస్టిమేషన్లను సిద్ధం చేయాలని జగ్గారెడ్డి, నిర్మల ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈనెల 25న మరోమారు సమావేశమై ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలపై చర్చించి త్వరితగతిన నిధులు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి తెలిపారు.

నూతన పాగింగ్ యంత్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశ్వంభర, ఎల్బీనగర్ : ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన పాగింగ్ యంత్రాలను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ లు 10 ఫాగింగ్ ఆటో, యంత్రాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నియోజకవర్గ ప్రజలు దోమల వల్ల అనేక ఇబ్బందులు గురవుతున్నారు అని గుర్తించి దోమలపై యుద్ధం అనే నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.దానిలో భాగంగా నా పిలుపు మేరకు నా యొక్క అభిమానులు తమ.తమ స్వంత నిధులతో ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో సాయంత్రం పూట ఫాగింగ్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. గత భారస ప్రభుత్వంలో కేటీఆర్ సూచనల మేరకు ప్రజ సమస్యల మీద ఎంతో చిత్తశుద్ధితో ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపు డెక్క ఆకు పేరుకొనిపోకుండా కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్స్ సహాయంతో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించి సఫలీకృతం కావడం జరిగింది. ఈ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యాల మీద దృష్టి పెట్టకుండా చెరువుల్లో పెరుకుపోతున్న గుఱ్ఱపుడెక్క ఆకును తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తుంది.ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్న హులుకులేదు పలుకులేదని అన్నారు.ప్రస్తుతం ఉదయం , సాయంత్రం పూట వాకింగ్ కోసం రావాలంటే దోమల దండయాత్ర వల్ల ఎక్కడ మలేరియా,డెంగీ జ్వరాలు వస్తాయో అని ప్రజలు భయపడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రో చైర్మన్ కాసుల బాలరాజు, జనరల్ మేనేజర్ మహమ్మద్ యూనిస్, రఘు ప్రసాద్, డి నిలు బోనగిరి శ్రీనివాస్ , వంశీకృష్ణ, నిత్యానంద్, శైలజ, జాతీయ సుల్తానా, సీనియర్ ఎంట మాలజిస్ట్ మాధవరెడ్డి, డి ఈ చందన, ప్రాజెక్ట్ ఆఫీసర్ విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఎస్ సి సిజిఎల్ ఫలితాల్లో ఐఏసీ ఈ ప్రభంజనం

విశ్వంభర, ఎల్బీనగర్ : ఐ ఆర్ ఎఫ్ అస్త్రంతో ఎస్ ఎస్ సి సి జి ఎల్ 2025, ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంకులతో ఐ ఏ సి ఈ ప్రభంజనం సృష్టించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో దేశంలోనే తిరుగులేని శక్తిగా ఎదిగింది అని ఐఏసీఈ చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ లు హర్షం వ్యక్తం చేశారు. ర్యాంకులు సాధించిన వారిని ఘనంగా సన్మానించి కేకు కట్ చేసి సంబరాలు చేశారు. వారు మాట్లాడుతూ 2025 ఫలితాలలో మరోసారి చరిత్రను తిరగరాసిందని తెలిపారు. 2025 ఫలితాలలో ఆల్ ఇండియా 54, 59, 120, 287, 324, 349 వంటి టాప్ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించి తెలుగు రాష్ట్రాల కీర్తిని జాతీయ స్థాయిలో చాటి చెప్పామని తెలిపారు. ఈ అద్భుత విజయాలు తరగతి గది శిక్షణ, వివరణతో కూడిన మాక్ టెస్టులతో పాటూ ఇంటెన్సివ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, హైదరాబాద్ ఐఆర్ఎఫ్ (ఐ ఏ సి ఈ రిజల్ట్స్ ఫ్యాక్టరీ) ద్వారానే సాధ్యమయ్యాయి అని తెలిపారు. ఈ చారిత్రక విజయం పట్ల అత్యంత హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను ఘనంగా అభినందించారు విద్యార్థుల విజయమే లక్ష్యంగా కృషి చేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

- చిలుక ఉపేందర్ రెడ్డి

విశ్వంభర, సరూర్ నగర్ : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ పరిధిలోని బెలిఫోన్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో "ప్రజా పాలన పట్టణ ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కాలనీలోని రోడ్లపై చెత్తను తొలగిస్తూ, ఆరు బయట వ్యర్థాలను వేయవద్దన్ని సరూర్ నగర్ ఉప కమిషనర్ శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, డి ఈ చందన లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అత్యంత అవశ్యకం. ఇంటి చుట్టుపక్కల, వీధులు, కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవడం, తడిపొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ రహిత పద్ధతులు అవలంబించాలన్నారు. ఈగలు, దోమల నివారణకు, వ్యాధుల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కాలనీ వాసులు మధుసూదన్, మల్లేశ్వర్ యాదవ్, మహిపాల్ రెడ్డి, సుబ్బారావు, పున్న కృష్ణయ్య, ఆనంద్ రావు, నవనీత్, సోమ శేఖర్, కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు, వెంకట రమణ రెడ్డి(రాజు), పగడాల ఏల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలు ఇంకా అసంపూర్తే...

సమానత్వం కోసం మరో దశ పోరాటం: గుజ్జ సత్యం

విశ్వంభర, హైదరాబాద్ : దేశంలో సామాజిక సమానత్వం ఇంకా సాధ్యం కాలేదని, పూలే చూపిన మార్గంలో మరో దశ పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అన్నారు.నగరంలోని రవీంద్రభారతిలో తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్ చైర్మన్ రాజ్ నారాయణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మహాత్మా జ్యోతిరావ్ ఫూలే ఎక్సలెన్స్ అవార్డ్ - 2026" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "ఫూలే ఆశయాలు ఇంకా ఆచరణలోకి రాలేదు" ప్రస్తుత సామాజికరాజకీయ పరిస్థితులను ప్రస్తావిస్తూ గుజ్జ సత్యం తీవ్ర విమర్శలు గుప్పించారు. సమానత్వం అనే మాట ప్రభుత్వాల ప్రసంగాల్లో మాత్రమే వినిపిస్తోంది.కానీ విధానాల్లో కనిపించడం లేదు" అని వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా లేకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలు, చేనేత రంగంలో కొనసాగుతున్న సంక్షోభం అని పేర్కొన్నారు. బీసీ విద్యార్థులు ఉన్నత విద్యలో తీవ్రంగా వెనుకబడుతున్నారని, సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు కావడం లేదని గుజ్జ సత్యం ఆందోళన వ్యక్తం చేశారు.

కానూరి కళాసాహిత్యానికి ప్రతీక

విశ్వంభర, బాగ్ లింగంపల్లి : ఈ దశాబ్దపు కళాసాహితీ రూపాలకు పతాక శీర్షిక కానూరి వెంకటేశ్వరరావు అని ప్రముఖ సంపాదకుడు సతీష్ చందర్ అన్నారు. హైదరాబాదు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏడవ రాష్ట్ర మహాసభ సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎక్స్ రోడ్ నుండి బాగ్లింగంపల్లి సుందరయ్య పార్క్ వరకు కళాకారుల ఆటపాటలు, ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు రాష్ట్ర అధ్యక్షుడు పీ వేణు అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసు అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులర్పించారు. కానూరి లలిత కళారూపాలు, జానపదాలను విప్లవోద్యమ దిశగా మలిచిన సాహిత్యకారుడని సతీష్ చందర్ పేర్కొన్నారు. విప్లవోద్యమంలో కళాసాహితీకారులు చివరి వరకు కొనసాగడం అరుదని, సాహిత్యం, కళారూపాల ద్వారా సమాజంపై గాఢమైన ప్రభావం చూపిన వ్యక్తిగా నిలిచారని తెలిపారు. సి.పి.ఐ నుండి సి.పి.ఐ(ఎంఎల్) వరకు నాలుగు తరాలపై తన వ్యంగ్యంతో చైతన్యం కలిగించారని చెప్పారు. పలువురు నాయకులు కానూరి సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ నాయకులు నాగన్న, రాయ కృష్ణ, యశ్ పాల్, యోచన, లేల్లె సురేష్, జి. ఝాన్సీ, కే. గోవర్ధన్, బేబీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి, ఇదంపాక శ్రీశైలం, బతుకుల రాజన్న, కే. సైదులు, సహాయ కార్యదర్శులు అబ్దుల, చిరంజీవి, స్వప్న, వరంగల్ రవి, రాష్ట్ర నాయకులు బొగ్గారపు వెంకన్న, కిషన్ నాయక్, ఉదయ్, శ్రీను, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.